ప్రజాశక్తి
మంగళవారం 29 ఏప్రిల్ 2025 5
కర్నూలు

భారీగా తరలివచ్చిన జెఏసి, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు

వక్ఫ్ సవరణ చట్టం

రద్దయ్యే వరకు పోరాటం

- కర్నూలు నగరంలో భారీ ప్రదర్శన
- రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల సంఘీభావం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వక్ఫ్ సవరణ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలులో ముస్లిం జెఏసి ఆధ్వర్యంలో కర్నూలులో భారీ ర్యాలీ నిర్వహించారు. కిడ్స్ వరల్డ్, బళ్లారి చౌరస్తా, సి క్యాంప్ సెంటర్ల నుండి వివిధ కుల, మతాల ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రదర్శనలు రాజ్‌విహార్ సెంటరుకు తరలివచ్చాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, వైసిపి, సిపిఎం, సిపిఐ,బిఎస్‌పి, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా , ఎస్‌డిపిఐ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ కిడ్స్ వరల్డ్ నుండి ప్రారంభమై రాజ్ విహార్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. అక్కడ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందు కాశ్మీర్‌లోని సహల్గాంలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఉగ్రదాడిని ఖండించారు. సభకు అధ్యక్షత వహించిన జెఎసి కోకన్వీనర్ ఎం.హమీద్ సాహెబ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఇది అమలైతే ముస్లింలతో పాటు క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు కూడా ప్రభావితమవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి లోబడి చట్టాలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను అందరితో చదివించి ప్రతిజ్ఞ చేయించారు. జెఏసి నాయకులు సయ్యద్ జాకీర్ అహ్మద్ సాహెబ్ మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని, మత ప్రసక్తి లేని గణతంత్ర ప్రజాస్వామ్య రాజ్యాంగం మనదని అన్నారు. మోడీ ప్రభుత్వం నల్లచట్టం తీసుకురావడం వల్లే ప్రజలంతా ఐక్యంగా రోడ్లపైకి రావాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. పాలకులంతా ఐకమత్యంగా అందరికీ ఆమోదయోగ్యమైన చట్టాలు చేయాలని, ముస్లింలను, హిందువులను విడదీసి పాలించే కుట్రలు చేయవద్దని ఆయన కోరారు. ఖదీర్ సాహెబ్ మాట్లాడుతూ ఆర్టికల్ 14, 15, 26, 27 లను ఉల్లంఘించి వక్ఫ్ భూములను కబ్జా చేసి పెద్దకంపెనీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ అంటే అల్లా పేరున వచ్చిన ఆస్తి అని, దానిని కాపాడుకోవడానికి అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఇలాగే వ్యవహరిస్తే ముస్లింల సముద్రంలో కొట్టుకుపోతారని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా చంద్రబాబు మోడీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతరం అంతా కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆవాజ్ కమిటీ నాయకులు అబ్దుల్లా, హుసేని మాట్లాడుతూ హిందూ ముస్లింలు ఏకం కావాలని, మతం ముసుగులో అరాచకాలు జరుగుతున్నాయని అన్నారు. తమ హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని, దేశ త్రివర్ణ పతాకాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి నాయకులు అహ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ వక్ఫ్ భూములు కబ్జా అవుతుంటే ఊరుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని, వాటిని రక్షించడం అందరి బాధ్యత అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే, వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ బిల్లుకు ఓటు వేశారని, వైఎస్.జగన్ మాత్రం వ్యతిరేకించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మోడీ కాళ్ల వద్ద మోకరిల్లిందని విమర్శించారు. వైసిపి ముస్లింల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ముస్లింల వక్ఫ్ భూములను ఆర్ఎస్ఎస్, బిజెపి తీసుకోవాలని చూస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు, నారా లోకేష్‌లకు వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మోడీ ఈ చట్టానికి తప్పుడు భాష్యం చెబుతున్నారని విమర్శించారు. అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమై చట్టం వెనక్కి తీసుకునే వరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ... మసీదుల, దర్గాల భూములు తీసుకునేవారు నాశనమైపోతారని హెచ్చరించారు. దేవుని భూమి కోసం అందరూ పోరాడాలని అన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ద్వారా జీవో నెంబర్ 60 వచ్చిందని ఆయన తెలిపారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే, వైసిపి నంద్యాల జిల్లా కాటసాని రాంభూపాల్ రెడ్డి, సిపిఐ నాయకులు రామకృష్ణారెడ్డి తమ సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ విషయం సుప్రీంకోర్టులో ఉందని, తప్పకుండా ఈ చట్టం రద్దు అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. స్వాతంత్ర సమరంలో ముస్లింల పాత్రను వారు గుర్తు చేశారు. సయ్యద్ అన్వర్ బాష ఖాద్రి, అబ్దుల్ వాజిద్ సాహెబ్, అల్లా ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలంతా ఏకం కావాలని అన్నారు. బుధవారం రాత్రి అరగంట విద్యుత్తును బంద్ చేసి నిరసన తెలపాలని కోరారు. ఈ ర్యాలీకి మద్దతు తెలిపిన వారందరికీ, శాంతిభద్రతలు కాపాడిన పోలీసు శాఖకు జెఏసి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం ఓల్డ్ సిటీ, న్యూ సిటీ కమిటీలతో పాటు డివైఎఫ్ఐ, ఆవాజ్, ప్రజాసంఘాల నాయకులు ర్యాలీకి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. జెఏసి కన్వీనర్ జాకీర్ మౌలానా రషది, పి.ఇక్బాల్ హుస్సేన్, మజీద్ మౌలానా, నూరుల్లా ఖాద్రీ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ చిస్తి, జమాతే ఇస్లామీయా రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఖదీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రదర్శనకు అగ్రభాగాన సిపిఎం, వైసిపి, సిపిఐ, బీఎస్పీ, ఎస్‌డిపిఐ, ప్రజాసంఘాల నాయకులు

చట్టం రద్దయ్యే వరకు పోరాడతామని ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు

- కూటమి నేతల కనుసన్నల్లోనే ఏర్పాటు
- ప్రేక్షక పాత్రలో ఎక్సైజ్ అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/విలేకరులు

"పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండల గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. డాబాలు, రెస్టారెంట్‌లలో మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్న, మధ్య తరగతి కుటుంబాలు ప్రజలు మద్యానికి బానిసలై అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయా కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 నుంచి 55 సంవత్సరాల వారు నాటుసారా, గంజాయికి అలవాటు పడుతున్నారు."

"ఎమ్మిగనూరు పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఒకటి కంటే ఎక్కువ బెల్టు షాపులు వెలిసాయి. బెల్ట్ షాపుల నిర్వహణ అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే నడుస్తోంది. పార్టీ కార్యకర్తలే ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. పార్టీలకు సంబంధం లేని వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహణ చేస్తే వారు రూ.20 వేల దాకా కప్పం చెల్లించినట్లు విశ్వసనీయ సమాచారం. బెల్టు షాపుల నిర్వహణ కోసం అధికార పార్టీ ఏకంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు."

మద్యం అమ్మకాలకు గేట్లు ఎత్తేశారు. ఒక అధికారిక దుకాణం పరిధిలో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు వెలిసిపోతున్నాయి. దీంతో కర్నూలు జిల్లాలో మద్యం ఏరులై పారుతున్న పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో మద్యంతోపాటు నాటుసారా అమ్మకాలు విచ్చలవిడిగా సాగగా, కూటమి ప్రభుత్వంలో ఇంటింటికీ మద్యం అన్నట్లు పరిస్థితి తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ తీరుపై జనాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి..

గత పాలకులు ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలను నడిపించారు. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తినా ధరలు విపరీతంగా పెంచేసి మద్యం అమ్మకాలను జోరుగా సాగించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సైతం మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగించేందుకు గేట్లు ఎత్తేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత మద్యం విధానంలో మార్పులు తెచ్చారు. గతంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు సాగగా, కూటమి ప్రభుత్వం ప్రయివేటుకు అప్పగించింది. మద్యం దుకాణం దక్కించుకున్నవారు నాన్ రిఫండబుల్ ఫండ్ కింద రూ.రెండు లక్షలు చెల్లించారు. రెండేళ్లలో రూ.60 లక్షలు లైసెన్స్ ఫీజు కింద చెల్లించారు. దీంతో పెట్టిన సొమ్ము రాబట్టుకోవడంతోపాటు భారీగా లాభాలు ఆర్జించేందుకు వ్యాపారులు, నేతలు ప్రణాళికలు రచించారు. ప్రభుత్వం లాటరీ ద్వారా కేటాయించిన మద్యం దుకాణ పరిధిలో పెద్దఎత్తున బెల్టుషాపులు ఏర్పాటు చేస్తున్న పరిస్థితి కన్పిస్తోంది.

ఒక్కో షాపుకు రూ.లక్ష వసూలు

గ్రామాల్లో ప్రాంతాలవారీగా బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారు. బెల్టుషాపులకు సైతం పెద్దఎత్తున పోటీ సాగుతోంది. స్థానిక అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో ఈ ప్రక్రియ సాగుతోంది. బెల్టుషాపు ఎవరికివ్వాలో ప్రజాప్రతినిధులే నిర్ణయిస్తున్న పరిస్థితి ఉంది. బెల్టుషాపు కేటాయించిన వారి నుంచి రూ.లక్ష వసూలు చేస్తున్నారు. ఒక అధికారిక మద్యం దుకాణం పరిధిలో తక్కువగా లెక్కించినా 20కుపైగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసిన వ్యక్తులు క్వార్టర్ బాటిల్‌కు రూ.20 నుంచి రూ.30 అదనంగా ధర వసూలు చేసేందుకు నిర్ణయించారు. వీరికి ముందుగా 40 నుంచి 50 వరకూ మద్యం బాటిల్స్ ఇస్తున్నారు. అమ్మకాలను బట్టి బాటిల్స్ అందించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. బెల్టు షాపుల ఏర్పాటుతో మద్యం ప్రతి వీధికీ, ప్రతి పేటకు చేరుతున్న పరిస్థితి ఉంది. జనాలను తాగుబోతులుగా మార్చే ప్రయత్నం స్పష్టంగా కన్పిస్తోంది. బెల్టు దుకాణాల ఏర్పాటుపై ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. లాటరీ ద్వారా మద్యం దుకాణం దక్కించుకున్న వ్యక్తికి తక్కువగా లెక్కించినా రూ.కోటి వరకూ ఖర్చవుతుందని, సొమ్ము రాబట్టుకోవాలంటే బెల్టుషాపులు తప్పనిసరని ప్రజాప్రతినిధులు మాట్లాడుతుండటం గమనార్హం. 2014-19 టిడిపి ప్రభుత్వ హయంలోనూ మద్యం బెల్టుషాపులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో ప్రతిపక్ష వైసిపి బెల్టు షాపులను ఆయుధంగా చేసుకుని ప్రచారం చేసింది. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమికి మద్యం బెల్టుషాపులు ముఖ్యకారణంగా చెప్పొచ్చు. మళ్లీ ఇప్పుడు సైతం అదే తరహాలో కూటమి ప్రభుత్వం బెల్టుషాపులను ప్రోత్సహిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బెల్ట్ షాపులను అరికట్టాలి

సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధించాల్సిన ప్రభుత్వం ఆదాయం కోసమని మద్యం షాపులకు టెండర్లు నిర్వహించి మద్యం షాపులను విచ్చలవిడిగా ఏర్పాటు చేశారు. దీనికి తోడు గ్రామాల్లో బెల్టు షాపులు ఎక్కడపడితే అక్కడ నిర్వహిస్తున్నా అధికారులలో కానీ, ప్రభుత్వంలో కానీ స్పందన లేదు. 60 ఏళ్ళు బతకాల్సిన వారు మద్యం అధికంగా సేవించడం వల్ల 30 ఏళ్లకు 35 ఏళ్లకే మృతి చెందుతున్నారు. కుటుంబాలు చిన్నభిన్నం అవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలి. మద్యం షాపులను కూడా నియంత్రించాలి.

- ఎన్.అలివేలు, ఐద్వా జిల్లా కార్యదర్శి.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్టు షాపులు నిర్వహించడానికి అనుమతి లేదు. అలా నిర్వహించినవారు చట్టరీత్యా శిక్షార్హులు అవుతారు. ప్రభుత్వం మద్యం పాలసీ అమలుపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తాం.

- పి శ్రీదేవి, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్.

డిసిసిబి ఛైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి

- డిసిఎంఎస్ ఛైర్మన్‌గా నాగేశ్వరరావు యాదవ్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి



విష్ణువర్ధన్ రెడ్డి



నాగేశ్వర రావు యాదవ్

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్)లకు ఛైర్మన్లను ప్రభుత్వం నియమించింది. కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్‌గా డి.విష్ణువర్ధన్ రెడ్డిని, కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా జి.నాగేశ్వరరావు యాదవ్‌ను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తనను జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా నియమించినందుకు సిఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు జె.నాగేశ్వరరావు యాదవ్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థిని సత్కరిస్తున్న సయ్యద్‌సమీవుద్దీన్

విద్యార్థులు రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉస్మానియా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ సమీవుద్దీన్ ముజామిల్ అన్నారు. సోమవారం కర్నూలు లోని స్థానిక హాజీరా జూనియర్ కళాశాలలో ఇంటర్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ నాజియ రహమత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉస్మానియా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ సమీవుద్దీన్ ముజామిల్ ఉస్మానియా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎం గజిని లు పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమొంటోలను అందజేసి సత్కరించారు

కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చాక మీడియాతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కోడుమూరు నియోజకవర్గం లో పొగాకు రైతులను ఆదుకోవాలని, పండించిన పోగాకు పంటకు గిట్టుబాటు ధర , పంట మొత్తం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు టిడిపి సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి విన్నవించారు.ఉల్చాల , తొలిశాపురం, గుడిపాడుగ్రామం, సిబెళగల్ మండలాల నుండి పెద్ద ఎత్తున రైతులు తమ సమస్యల్ని పరిష్కరించాల్సిందిగా కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్‌కు విన్నవించారు. వారు తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులు అందరూ డి.విష్ణువర్ధన్ రెడ్డికి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రా వెంకటేష్, సురేష్, జయచంద్ర, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను ఆడిట్ చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష - బాధితుల నుండి అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా దేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య వివిధ సమస్యలతో వచ్చిన బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి సివిల్ సప్లయిస్ అన్న క్యాంటీన్, రెవెన్యూ, సర్వే, వైద్యం, మైనింగ్ తదితర శాఖల మీద ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ (సిటిజన్ ఫీడ్ బ్యాక్) తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మొదటి సారి ఫిర్యాదు వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తిని పిలిపించి మాట్లాడాలన్నారు. రెండు సార్లు రిపీట్ ఐతే జాయింట్ కలెక్టర్, మూడు సార్లు అయితే జిల్లా కలెక్టర్ మాట్లాడతారన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఫీడ్ పై మండలాల వారీగా సమీక్షలు నిర్వహించి,.లోపాలు ఏవైనా ఉంటే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్‌డిఒ లను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డిఆర్ఒ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాధితుల నుండి అర్జీల స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, జెసి డాక్టర్ బి.నవ్య

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎపిఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఓర్వకల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట బాధిత రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాల్గొన్న ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా దళితులు పేదలు ప్రభుత్వ భూములను సాగు చేస్తుండగా ప్రభుత్వం వారిని పేదలుగా గుర్తించి గత 25 సంవత్సరాల క్రితం నూట 115/ఎ లో పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేశారన్నారు. అప్పటినుండి వివిధ రకాల పంటలు వేస్తూ భూములను సాగు చేస్తూ జీవనం పొందుతున్నారన్నారు. అలాంటి భూములకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అదే సర్వే నంబర్లలో అనేకమంది దళిత రైతులు వారి పెద్దల కాలం నాటి నుండి భూములను సాగుచేస్తూ జీవనం పొందుతున్నారని వారికి ఎటువంటి ఆధారాలు లేవని అలాంటి వారికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తహశీల్దార్ స్పందించి ఎపిఐఐసిలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి లేదా వారి భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ విద్యాసాగర్ కు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తహశీల్దార్ స్పందించి పేదలకు అనుకూలంగా తగిన చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు షాజహాన్ ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి మధుసూదన్ సిఐటియు నాయకులు సుధాకర్ డప్పు కళాకారుల సంఘం మండల నాయకులు రామకృష్ణ, కృష్ణుడు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేష్, మాసుంబాష, యువజన సంఘం నాయకులు మహేష్ పాల్గొన్నారు.

మలబార్‌లో అక్షయ తృతీయ ఆఫర్లు

ప్రజాశక్తి -కర్నూలు జిల్లా పరిషత్

అక్షయ తృతీయ సందర్భంగా కర్నూలు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మెరుపులు చిందించే ఆఫర్లను కర్నూలు ప్రజానికానికి అందిస్తుందని మలబార్ స్టోర్ హెడ్ ఫయాజ్ , మార్కెటింగ్ మేనేజర్ నూర్‌బాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తి తో మాట్లాడారు .సంప్రదాయం, నమ్మకం , ఐక్యతను ప్రతిబింబించే ఆభరణాలను అందిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌తో, ఈ పండుగ సమయాన్ని సమృద్ధిగా జరుపుకోండని, ఎలాంటి ఆందోళన లేకుండా, మీ బంగారాన్ని బుక్ చేసుకోవాలన్నారు. కేవలం 10శాతం అడ్వాన్స్ చెల్లించి, మీకు నచ్చిన ఆభరణాలు భద్రపరచుకోండని, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఈ రెండింటిలో ఏది తక్కువైతే అదే ధరను చెల్లించి మీ ఆభరణాలను పొందవచ్చున్నారు. గోల్డ్, అన్‌కట్ , జెమ్ స్టోన్ ఆభరణాల తరుగు ఛార్జీలపై, వజ్రాల విలువపై 25శాతం వరకు తగ్గింపు అదనంగా, మీ అడ్వాన్స్ బుకింగ్‌తో ఒక వెండి నాణెం ఉచితంగా పొందే అవకాశం ఉందన్నారు. ఈ ఆఫర్ 2025 మే 4 వరకు మాత్రమే ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కర్నూలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు

కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల ధర్నా

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఓల్డ్ సిటీ, న్యూ సిటీ కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాజా బాషా అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ఆ సంఘ జిల్లా కార్యదర్శి కె. సుధాకరప్ప, నగర కార్యదర్శి లు ఆర్.నరసింహులు, నాగరాజు లు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని సంక్షేమ నిధులను విడుదల చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చిందన్నారు. సంక్షేమ బోర్డును వెంటనే ప్రారంభించాలన్నారు. సంక్షేమ బోర్డు నిధులు రూ.4298 కోట్లు ఉన్నాయన్నారు. బోర్డులో ఉన్న నిధులను బాగనిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలన్నారు. భవన నిర్మాణ రంగానికి ఉపయోగించే స్టీలు, సిమెంటు, పెయింట్స్, టైల్స్ వస్తువులపై జిఎస్‌టి తగ్గించి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ సిటీ నగరఅధ్యక్షులు అబ్దుల్లా, నగరనాయకులు జి.ఏసు, ఎస్.రెహమాన్, సెంట్రింగ్ యూనియన్ నాయకులు లియాకత్ అలీ ఖాన్ ,పెయింటర్స్ యూనియన్ నగరఅధ్యక్షకార్యదర్శులు నరేంద్ర, యేసు, గోపాలు, రవి కిషోర్, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు ప్రొఫెసర్‌కు పుష్పగుచ్చంతో స్వాగతం పలుకుతున్న విద్యార్థి

మైపర్‌లో ఘనంగా ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌డే

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు నగరంలోని ఎ క్యాంపులో గల మైపర్ ఫార్మసీ కళాశాలలో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ డే సందర్భంగా జెఎన్‌జియు అనంతపురం ప్రొఫెసర్ డాక్టర్ కె.అరుణ , కోఆర్డినేటర్, ఐపిఆర్ ఫెసిలి టేషన్ సెంటర్ అనంతపురం వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యా ర్థులకు, పేటెంట్ డ్రాఫ్టింగ్ అండ్ ఛాలెంజర్స్ ఇన్ లైఫ్ టాపిక్ మీద వారు పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.మహాలక్ష్మి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎస్పీ

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

ప్రజాశక్తి - చిప్పగిరి

కాంగ్రెస్ ఆలూరు ఇన్‌ఛార్జీ లక్ష్మినారాయణ హత్య జరిగిన స్థలాన్ని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం పరిశీలించారు. లక్ష్మినారాయణ (60) అనంతపురం జిల్లా గుంతకల్లు నుంచి స్వగ్రామమైన కర్నూలు జిల్లా చిప్పగిరికి కారులో బయల్దేరారు. ఆదివారం గుంతకల్లు పట్టణ శివారులోని చిప్పగిరి రైల్వే బ్రిడ్జి స్పీడ్ బ్రేకర్ వద్ద గుర్తు తెలియని దుండగులు (ఎపి 03 వై 1899) టిప్పర్‌తో కారును ఢీకొట్టి లక్ష్మినారాయణను హత్య చేశారు. ఘటనా స్థలానికి సోమవారం ఎస్పీ చేరుకుని పరిశీలించారు. చిప్పగిరిలో పర్యటించి హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. చిప్పగిరిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఆదోని వన్ టౌన్ సిఐ శ్రీరామ్, చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్, మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ పాల్గొన్నారు. చిప్పగిరిలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.

లక్ష్మినారాయణ మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - చిప్పగిరి

నివాళులర్పిస్తున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

కాంగ్రెస్ ఆలూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జీ, ఎంఆర్‌పిఎస్ నాయకులు చిప్పగిరి లక్ష్మినారాయణ మృతికి పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం చిప్పగిరిలోని లక్ష్మినారాయణ స్వగృహానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి వెళ్లి లక్ష్మినారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే మాజీమంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ మాదిగ, పలువురు రాజకీయ ప్రముఖులు లక్ష్మినారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లక్ష్మినారాయణ మృతి ఎంఆర్‌పిఎస్‌కు తీరని లోటని ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. చిప్పగిరిలో లక్ష్మినారాయణ అంత్యక్రియలు ముగిశాయి.

ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం

- ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - ఆదోని

వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారీ నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టంలో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా చూడాలన్నారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డిఎల్‌పిఒ నూర్జహాన్, డిఎల్‌డిఒ రమణా రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీర్ షఫీవుల్లా, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ పద్మజ, ఆర్‌టిసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి, డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్, వలీ బాష ఉన్నారు.

గోడౌన్ పాయింట్ తనిఖీ

ప్రజాశక్తి - ఆదోని రూరల్

తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

ఆదోని పౌర సరఫరాల గోడౌన్ పాయింట్‌ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సోమవారం తనిఖీ చేశారు. గోడౌన్‌లో ఉన్న రేషన్ నిల్వ, రికార్డులు, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బియ్యం కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. తహశీల్దార్ శివ రాముడు, డిప్యూటీ తహశీల్దార్ రవీంద్ర రెడ్డి, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ వలీబాష పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సమిష్టి కృషి

- ఎంపిపి లక్ష్మిదేవమ్మ

ప్రజాశక్తి - నందవరం

మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఎంపిపి లక్ష్మిదేవమ్మ తెలిపారు. సోమవారం ఎంపిపి లక్ష్మిదేవమ్మ అధ్యక్షతన, ఎంపిడిఒ పుల్లయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు గత మూడు నెలల్లో తమ శాఖల్లో చేసిన, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంఇఒ రఘునాథ్ మాట్లాడారు. పదో తరగతిలో మండలంలో విద్యార్థులు 47 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గతేడాది కంటే ఈఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు. పదో తరగతిలో విద్యార్థులు ఫెయిల్ కావడానికి వలసలే కారణమని తెలిపారు. తల్లిదండ్రులు వలసలు వెళితే పిల్లలను కూడా తీసుకెళ్తున్నారని చెప్పారు. వారు చదువుకోకుండా వచ్చి పరీక్షలు రాయడం వల్ల ఉత్తీర్ణత శాతం తగ్గుతుందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ అనంతరం ప్రతి తరగతికీ ఉపాధ్యాయులను ప్రభుత్వం కేటాయిస్తుందని చెప్పారు. ఇప్పుడున్న ఉపాధ్యాయుల కొరత తీరబోతుందని తెలిపారు. పంచాయతీరాజ్ అధికారి నరసింహులు మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టం కింద రూ.4 కోట్ల రోడ్ల పనులను చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని, రూ.2.80 కోట్లు రావాల్సి ఉందని చెప్పారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుచరిత మాట్లాడుతూ... మండలంలో 70 వేల మంది జనాభా ఉన్నారని, వారి పిల్లలకు ఇప్పుడున్న అంగన్వాడీ కేంద్రాలు సరిపోవడం లేదని తెలిపారు. అదనంగా 15 కేంద్రాలను ఇవ్వాలని కోరారు. మండలంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించాలని, అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఆరోగ్యశాఖ అధికారి శ్రీలేఖ మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. సంవత్సర కాలంలో మండలంలో ఒక డెంగీ కేసు మాత్రమే నమోదయిందని చెప్పారు. డిప్యూటీ తహశీల్దార్ శశిశేఖర్ మాట్లాడుతూ... మేలో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను ఇవ్వబోతుందని చెప్పారు. రేషన్ లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఉపాధి అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ... రైతులు పొలాల్లో ఫారంపాండ్స్ తీయించుకోవాలన్నారు. దీనివల్ల భూసారం పెరిగి నీరు నిల్వ ఉండి రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. విద్యుత్ అధికారి నాగేంద్ర మాట్లాడుతూ... వినియోగదారులు సూర్యఘర్ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ సందీప్ మాట్లాడుతూ... ప్రభుత్వం పొలాలను రీసర్వే ఏ విధంగా చేస్తుందో ప్రజల ఇళ్లను కూడా సర్వే చేసి పర్మినెంట్ ఇంటి నెంబర్ ఉండేలా పకడ్బందీగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వైస్ ఎంపిపి అగ్నేశమ్మ, సర్పంచి విరుపాక్షి రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మిదేవమ్మ

ఇన్‌ఛార్జీ ఛైర్మన్‌గా మహ్మద్ గౌస్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపల్ ఇన్‌ఛార్జీ ఛైర్మన్‌గా ముల్లా మహ్మద్ గౌస్‌కు బాధ్యతలు అప్పగించేలా మున్సిపల్ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని కమిషనర్ కృష్ణ సోమవారం తెలిపారు. ఈనెల 16న మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంతపై వైసిపి కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది. పరిపాలన సౌలభ్యం నిమిత్తం మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా ఉన్న మహ్మద్ గౌస్‌కు ఇన్‌ఛార్జీ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. మరో వైస్ ఛైర్మన్ నరసింహులుకు ఇన్‌ఛార్జీ ఛైర్మన్‌గా వస్తుందని భావించినప్పటికీ నిరాశ ఎదురయిందని పేర్కొంటున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో తిక్క లక్ష్మమ్మ అవ్వ జాతర సందర్భంగా శుభ్రత, పచ్చదనం, శానిటేషన్ మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు బాలాజీ, ఫయాజ్ అహ్మద్, గట్టు ఇంతియాజ్, నాయకులు మమ్ముత్తు స్వామి, భాస్కర్ కోరారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. డిఇ రామమూర్తి ఉన్నారు.

సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం

- పిఆర్‌సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలి - యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్ పాటి

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉనికి కోసం విద్యారంగంలో సంస్కరణలంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.నవీన్ పాటి విమర్శించారు. సోమవారం గోనెగండ్ల బస్టాండ్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం జిఒ 117 పేరుతో ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5వ తరగతులను దగ్గరలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలను కనుమరుగయ్యేలా చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం జిఒ 117ను రద్దు చేస్తామని చెప్పి దాదాపు 1500కి పైగా ఉన్నత పాఠశాలల్లో 3, 4, 5వ తరగతులతో పాటుగా 1, 2వ తరగతులను కూడా చేర్చి మరింత నష్టం చేస్తోందని విమర్శించారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో మిగులు ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయడం కాకుండా సబ్జెక్టు టీచర్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ హేతుబద్ధీకరణలోనూ, ఉపాధ్యాయుల బదిలీల్లోనూ ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలూ లేకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పిఆర్‌సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, రాష్ట్ర కౌన్సిలర్ సుధాకర్, జిక్రియ, నాగేశ్వరరావు, శేఖర్ బాబు, వీరేష్, శేఖర్, ఖలీల్, సుధాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నవీన్ పాటి

ఇళ్ల కూల్చివేతను ప్రశ్నించడం నేరమా..?

- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలపై సిపిఎం మండిపాటు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్లను కూల్చివేయడం తగదని చెప్పిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావుపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని సిపిఎం నాయకులు మండిపడ్డారు. సోమవారం సిపిఎం పట్టణ కార్యదర్శి పి.గోవిందు, సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య, రమేష్, అబ్దుల్లా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరీ ఇంటి కలను నెరవేరుస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుకు ఇళ్లు కూలగొట్టడం మాత్రమే తెలుసని మండిపడ్డారు. పేదల ఇళ్లను నేలమట్టం చేసిన వారికి అండగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వెళ్లడం సహించని డిప్యూటీ స్పీకర్ ఆయనపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. వెంటనే రఘురామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి గోవిందు, నాయకులు

లక్ష్మమ్మ అవ్వకు బంగారు కిరీటం

ప్రజాశక్తి - ఆదోని రూరల్

పట్టణంలో కొలువైన లక్ష్మమ్మ అవ్వకు బంగారు కిరీటం సమర్పించినట్లు మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. తిరుపతి ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ శ్రీమహాయోగి లక్ష్మమ్మ అవ్వ గుడికి చేరుకుని బంగారు కిరీటం గుడికి సమర్పించినట్లు తెలిపారు.

ఉగ్ర దాడి దారుణం : లియాఫీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం గ్రామంలో ఉగ్రవాదుల దాడి దారుణమని లియాఫీ (ఎల్ఐసి ఏజెంట్ల సంఘం) ఆల్ ఇండియా జోనల్ డివిజన్ బ్రాంచి నాయకులు రమేష్, ప్రభాకర్ రెడ్డి, జయన్న, వీరేష్, హరి పేర్కొన్నారు. సోమవారం లియాఫీ ఆధ్వర్యంలో ఎల్ఐసి కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉగ్రవాదం నశించాలని, ఉగ్రవాదాన్ని అరికట్టాలని, ప్రపంచ శాంతికి అందరూ కట్టుబడి ఉండాలని కోరారు. దేశానికి మద్దతుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లియాఫీ నాయకులు, ఏజెంట్లు కుమ్మరి వెంకటేష్, అబ్దుల్ గఫూర్, వారం దేవేంద్ర మూర్తి, ప్రభాకర్, మాది గుండు ఈరన్న, బాతోలి వెంకటేశ్వర్ రెడ్డి, కలుగట్ల చంద్రశేఖర్, సుదర్శన్ రావు, సూర్యకాంత్ రెడ్డి, మధుసుదన్ రెడ్డి, యుఎం.శ్రీనివాసులు, సోమన్న, గోపాల్, ఎన్.సోమశేఖర్, ఎం.మల్లేష్, బర్కత్, రహిమాన్, వలీ, జెకె.శివరాము డు, జిఎస్.మోహన్ ప్రసాద్ స్వామి, రామన్న బురళీ, హరినాథ్, ఎర్రినాథ్ స్వామి పాల్గొన్నారు.

క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎల్ఐసి ఏజెంట్లు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు నుంచి సోమప్ప సర్కిల్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మిగనూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రషీద్, వైస్ ప్రెసిడెంట్ నాగన్న, జనరల్ సెక్రటరీ ఎస్.ఆనంద్, జాయింట్ సెక్రటరీ ఇజ్కియా, స్పోర్ట్స్ సెక్రటరీ రామకృష్ణ నాయుడు, కోశాధికారి మురళీకృష్ణ, సీనియర్ న్యాయవాదులు కెఎండి.హక్, కె.లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ గురు రాజారావు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.135/2023 ఇన్ ఓ.యస్.నెం.554/2023

జంగం.నాగమల్లయ్య. ...అర్జీదారు/వాది

-వర్సెస్-

మఠం.నాగసర్వేశ్వరయ్య వగైరా.

...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

1వ ప్రతివాదికి/1వ రెస్పాండెంటుకు ఆర్డర్ 39 రూల్ 1 ప్రకారం నోటీసు

మఠం.నాగసర్వేశ్వరయ్య తండ్రి మఠం.మల్లికార్జునయ్య, ఇంటి.నెం.11-136,పడఖానవీధి, గూడురు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులపైన షెడ్యూలు ఆస్తిపైన జరిగిన (1).18/10/2008 (2).13/12/2010 (3).13-12-2010 (4).03-02-2018 తేదిలలో జరిగిన రిజిష్టరు దాస్తావేజులు వాదిని భాదించారని సదరు దస్తావేజులు సరియైనవి కావని వాటిని రద్దుచేయమని దావా దాఖలు చేస్తూ సదరు ఆస్తిలో రెస్పాండెంట్లు గాని/ప్రతివాదులు గాని, వారిమనుష్యులు గాని, ఏజెంట్లుగాని ప్రవేశించ కుండా వాది హక్కును భంగం కలిగించకుండా యాడ్-ఇంట్రీమ్ ఇంజక్షన్ కోరి అర్జీదారు అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 1వ రెస్పాండెంటు/1వప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 16-06-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదురు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Item No.1

Open site situated in Sy.No.769/B, in ward No.6,Pedakhna veedi,to an extent of 1/4th land in total 34 square yards East-West and 13 square Yards North-South situated in Gudur village and post,Gudur Sub-registration,Kurnool Division, Kurnool District.

Bounded by

East : Rastha

West : Nesa Gugglia Giddaiah

South : Kacheri Compound

North : Mattam Nagaiah and Eswaramma House

Market value :Rs.34,125/-

Item No.2

Land in VAMUDODDI situated in Sy.No.769/B, to an extent of 36 square yards East-West and 10 square Yards, North-South situated in Gudur village and post, Gudur Sub-registration,Kurnool Division, Kurnool District.

Bounded by :

East : Rastha

West : Rastha

South : Remaining land of J.Mallamma

North : Land of Komiti Gella Naryana setty & Kamsali Parameswara Achari.

Market value : Rs.6,30,000-00

కోర్టు వారికోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :16-6-2025

సి.వి.రాంప్రసాద్,
కె.విజయలక్ష్మి,
అర్జీదారు పరం అడ్వకేట్లు, కర్నూలు.

బల్లేకల్ సమస్యలు పరిష్కరించాలి

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

బల్లేకల్ గ్రామాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ కోరారు. సోమవారం ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ ఆదోని కార్యక్రమాన్ని బల్లేకల్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం నిర్వహించగా సమస్యలను తెలుసుకున్నామన్నారు. గ్రామంలో కొన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా కావడం లేదని తెలిపారు. అక్కడక్కడా మురుగు కాలువలోనే పైపులైను ఉందన్నారు. లీకేజీ కారణంగా తాగునీటిలో మురుగు కలిసి కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరినా పట్టించుకోలేదని చెప్పారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ... రాజకీయాలు పక్కన పెట్టి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. తాగునీరు, మురుగుదొడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరామని చెప్పారు. అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు కృష్ణమ్మ సేవా సమితి నాయకులు తెలిపారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... బల్లేకల్ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని, కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ మారుతి, మహాదేవ, సాధిక్ వలీ, బాబురావు, ఓంకార్, ఎల్లప్ప, బంగారు బాబు, సవారయ్య, లక్ష్మీనారాయణ, నాగరాజ్, బాలు, ఈరాసింగ్, అశోక్, విజయ్, వెంకటరమణ, సుంకన్న, తిమ్మప్ప, మునిస్వామి, వెంకటేష్, భరత్, రాఘవరెడ్డి, చంద్ర ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- రామకృష్ణారెడ్డి, సురేష్ నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

మండలంలోని కాత్రికి గ్రామంలో పిడుగు పడి మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటామని టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణా రెడ్డి, సురేష్ నాయుడు తెలిపారు. పిడుగు పడి యువకులు తెలుగు అశోక్, తలారి బాలయ్య మృతి చెందడంతో సోమవారం గ్రామానికి వెళ్లి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేసి ధైర్యాన్ని ఇచ్చారు. మాజీ సర్పంచి చంద్రన్న, ఈరన్న, మారెప్ప, బసవ, అయ్యప్ప, దేవ, బసవరాజు, లక్కే గోవిందు, గిరి, ముకన్న, కృష్ణ, రోహిత్ పాల్గొని నివాళులర్పించారు.

తాగునీటి కోసం ఆందోళన

ప్రజాశక్తి - కౌతాళం

తాగునీటి కోసం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ముందు ప్రజలు ఆందోళన చేపట్టారు. సోమవారం పింజరి గేరి ప్రజలకు తాగునీరు అందకపోవడంతో ఖాళీ బిందెలతో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 12 రోజులవుతున్నా నీరు సరఫరా చేయకపోతే తమ పరిస్థితి ఏమిటని మహిళలు ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులు తొలగించాలని వినతిపత్రం అందజేశారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి తాగునీరు అందేలా చూస్తామని ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ జనార్దన్ తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

ఫిల్టర్ బెడ్ శుభ్రం

ప్రజాశక్తి - హోళగుంద

పట్టణంలోని ఎంఇఒ కార్యాలయం వెనుక ఉన్న ఫిల్టర్ బెడ్‌ను హోళగుంద మేజర్ పంచాయతీ సర్పంచి చలువాది రంగమ్మ అధ్యక్షతన కార్యదర్శి రాజశేఖర్, సర్పంచి తనయుడు పంపాపతి సోమవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫిల్టర్ బెడ్‌లో పాచి, పిచ్చి మొక్కలు పెరగడంతో తొలగించి శుభ్రం చేయించినట్లు తెలిపారు. అలాగే వేసవి నేపథ్యంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. తాగునీటి సమస్యలుంటే సర్పంచి లేదా కార్యదర్శికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

సమస్యల పరిష్కారానికి దీక్ష

ప్రజాశక్తి - ఆదోని

ఆర్‌టిసిలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ డిపో అధ్యక్షులు ఆరోగ్యప్ప, కార్యదర్శి హరిబాబు కోరారు. ఆర్‌టిసి డిపో ముందు రెండు రోజులపాటు జరిగే దీక్ష శిబిరం సోమవారం సలహాదారులు లక్ష్మన్న, ట్రెజరర్ రామలింగప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉద్యోగుల ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/2019ను అన్ని డిపోల్లోనూ వెంటనే అమలు చేయాలన్నారు. అక్రమ సస్పెన్షన్స్, రిమూవల్స్‌ను ఆపాలన్నారు. జిఒలో పొందు పరచిన మేరకు నైట్ అవుట్ అలవెన్స్‌ను రూ.150 నుంచి రూ.400లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనాలని డిమాండ్ చేశారు. గ్యారేజ్ కార్యదర్శి షరీఫ్, ట్రెజరర్ రామలింగప్ప, నాయకులు నాగరాజు, ఖాతల్ సాహెబ్, ఆంజనేయులు ఉన్నారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తత అవసరం

- నోడల్ అధికారి డాక్టర్ రఘు

ప్రజాశక్తి - దేవనకొండ

ఎండ వేడిమి ఉధృతమవుతున్న నేపథ్యంలో వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు పేర్కొన్నారు. సోమవారం తెర్నేకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఈదుల దేవరబండ గ్రామంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అనంతరం వడ దెబ్బ నివారణ చర్యల గురించి వివరించారు. ప్రజలు ఉదయం 11 గంటల్లోపు పనులను ముగించుకొని నీడ గల ప్రదేశాల్లో ఉండాలని తెలిపారు. తప్పనిసరిగా బయట ఎండలో వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, లేదా తలపై టవల్ పెట్టుకుని, కాళ్లకు చెప్పులు ధరించాలని సూచించారు. వెంట నీళ్ల బాటిల్ తీసుకుని గంట గంటకు నీళ్లు తాగాలని, లేకపోతే శరీరంలోని నీరు, లవణాలు చెమట రూపంలో ఆవిరైపోయి శరీరం నీరసంతో వడబ్బకు గురవుతారని తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి మార్చాలని, చల్లని గాలి తగిలేటట్లు చూడాలని సూచించారు. దుస్తులు వదులు చేసి, చల్లని నీటిలో ముంచిన బట్టతో తరచుగా శరీరం తుడవాలని, ఒఆర్ఎస్ ద్రావణం లేదా చిటికెడు ఉప్పు, చక్కర కలిపిన నీటిని/మజ్జిగ తాగించాలని తెలిపారు. వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్య సహాయం అందించే ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అన్ని సచివాలయాలు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్స్, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వడ దెబ్బ లక్షణాలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి చికిత్స అందించాలని చెప్పారు. వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, సామాజిక ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త సుంకన్న, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న డాక్టర్ రఘు

విజ్ఞాన భాండాగారాలు.. గ్రంథాలయాలు...

- గ్రంథాలయాధికారి సుజాత

ప్రజాశక్తి - ఆదోని

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ సుజాత తెలిపారు. సోమవారం పట్టణంలోని పాత బ్రిడ్జి కింద ఉన్న గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జూన్ 6 వరకు పుస్తక పఠనం, యాక్టివిటీస్ నేర్పించి మరింత అవగాహన పెంచుతామన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం, విజ్ఞానం పెంపొందించనున్న ట్లు తెలిపారు. విద్యార్థులను పంపాలని తల్లిదండ్రులను కోరారు. తెలుగు ఉపాధ్యాయులు మల్లికార్జున, నరసింహు లు, రమేష్, నవోదయ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ హరి కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగి సారమ్మ, రికార్డ్ అసిస్టెంట్ దేవేంద్ర, గాయత్రి ఉన్నారు. **ఆలూరు** గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారి కె.విజయభాస్కర్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో విద్యార్థుల చేత కథలు చెప్పించడం, పుస్తక పఠనం చేయించినట్లు చెప్పారు. విద్యార్థులకు చదువు గొప్పదనం గురించి తెలుపుతూ పాట పాడుతూ వివరించారు. అనంతరం విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. సిబ్బంది అనసూయ పాల్గొన్నారు. **కౌతాళం** గ్రంథాలయంలో సోమవారం సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారి మధులీల తెలిపారు. ఆమె మాట్లాడుతూ... నేటి నుంచి జూన్ 6 వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. రోజూ విద్యార్థుల చేత కథలు చెప్పించడం, పుస్తక పఠనం చేయించడం జరుగుతుందన్నారు.

విద్యార్థులతో పాఠ్యపుస్తకాలు చదివిస్తున్న సుజాత

ఆలూరులో...

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.554/2023

జంగం.నాగమల్లయ్య. ...వాది

-వర్సెస్-

మఠం.నాగసర్వేశ్వరయ్య వగైరా. ...ప్రతివాదులు

1వ ప్రతివాదికి దావా సమన్లు

మఠం.నాగసర్వేశ్వరయ్య తండ్రి మఠం.మల్లికార్జునయ్య, ఇంటి.నెం.11-136,పడఖానవీధి, గూడురు గ్రామం మరియు మండలం, కర్నూలుజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదులపైన షెడ్యూలు ఆస్తిపైన జరిగిన 18/10/2008 వ తేదిన జరిగిన దాన దస్తావేజు 13/12/2010 వ తేదిన జరిగిన సవరణ దాస్తావేజు మఠం సరువమ్మ వ్రాయించి ఇచ్చినవి 03-02-2018 తేదిన 3వ ప్రతివాది 4వ ప్రతివాది పేర వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు దాన దస్తావేజు 11-5-2012 వ తేది 4వ ప్రతివాది 1వ ప్రతివాది పేర వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు దానదాస్తావేజు వాదికి వర్తించదని అవి సరియైనవి కావని (2) మరియు దావా దాఖలు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో 1వప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 16-06-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదురు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:

Item No.1

Open site situated in Sy.No.769/B, in ward No.6, Pedakhna veedi,to an extent of 1/4th land in total 34 square yards East-West and 13 square Yards North-South situated in Gudur village and post,Gudur Sub-registration, Kurnool Division, Kurnool District.

Bounded by

East : Rastha

West : Nesa Gugglia Giddaiah

South : Kacheri Compound

North : Mattam Nagaiah and Eswaramma House

Market value :Rs.34,125/-

Item No.2

Land in VAMUDODDI situated in Sy.No.769/B, to an extent of 36 square yards East-West and 10 square Yards, North-South situated in Gudur village and post,Gudur Sub-registration,Kurnool Division, Kurnool District.

Bounded by

East : Rastha

West : Rastha

South : Remaining land of J.Mallamma

North : Land of Komiti Gella Naryana setty & Kamsali Parameswara Achari.

Market value : Rs.6,30,000-00

కోర్టు వారికోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :16-6-2025

సి.వి.రాంప్రసాద్,
కె.విజయలక్ష్మి,
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు

మేనిఫెస్టో హామీల అమలులో చిత్తశుద్ధేది

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపట్ల చిత్తశుద్ధి కరువైందని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి విమర్శించారు. సోమవారం కర్నూలు సలాం ఖాన్ భవన్‌లో ఎస్‌టియు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పాల్గొని మాట్లాడుతూ 12వ పిఆర్‌సి ఇప్పటికే 22 నెలల ఆలస్యమైనందున వెంటనే పిఆర్‌సి కమిటీ నియమించాలన్నారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. ఆర్థిక బకాయిల చెల్లింపుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. జీవో 117 రద్దు చేసి కొత్త పాఠశాలల విధానాన్ని అమలు చేసేటప్పుడు ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న కూడా మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.నాగరాజు, బి.వెంకటేశ్వర్లు, బి.నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి టికె.జనార్ధన్ సీనియర్ నాయకులు సి.రమేష్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి

బకాయి వేతనాల చెల్లింపునకు కృషి చేస్తాం

-నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరపాలక సంస్థలో పనిచేస్తున్న 24 మంది పారిశుధ్య కార్మికుల ఆరు నెలల వేతనాలు మూడేళ్ల నుండి పెండింగులో ఉన్నాయి. వాటిని మంజూరు చేయండి' అంటూ కెఎంసి వర్కర్స్ యూనియన్ నాయకులు వైవి.రమణ, ఎంవి.నారాయణల విజ్ఞాపనకు స్పందించిన కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, వేతనాల చెల్లింపునకు కృషి చేస్తామని హామీనిచ్చారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కెఎంసిడబ్ల్యు నాయకులు, కార్మికులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కాగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఇ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఇలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుధ్య పర్యవేక్ష అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ రవీంధ్రబాబు, ఇతర అధికారులు

ఆశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్‌ఎపి హ్యాక్ ఫెస్ట్-2025

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

బెంగళూరులో ప్రధాన కార్యాలయం ఉన్న ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ ఎస్ఎపి బెంగళూరుకు చెందిన నెక్టడ్స్ , జీల్ వన్ కంపెనీలతో కలిసి ఎస్ఎపి హ్యాక్ ఫెస్ట్ 2025 అనే జాతీయ స్థాయి హ్యాకథాన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రాయలసీమ ప్రాంతంలో ఆశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల గౌరవప్రదమైన ప్రాంతీయ భాగస్వామిగా వ్యవహరించింది. ఈ హ్యాక్ ఫెస్ట్ 2025 ఏప్రిల్ 28 సోమవారం ఆశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించింది. ఈ హ్యాకథాన్ ద్వారా సమాజంలో ఉన్న క్లిష్టమైన సమస్యలను గుర్తించి, వాటికి కొత్తపరిజ్ఞానంతో పరిష్కారాలను అందించేందుకు ఇంజినీరింగ్ విద్యార్థులను ప్రోత్సహించారు. మొత్తం 125బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చూపించాయి. నెక్స్ట్ లెవెల్ ఇన్నోవేషన్‌ను ఎస్ఎపి హ్యాక్ ఫెస్ట్ లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మూడు ప్రధాన అంశాలపై సవాళ్లను స్వీకరించి పరిష్కారాలను రూపొందించారు. వ్యాపారాల్లో ఎ1 మోడళ్లలో నైతికత (ఎథిక్స్ ఇన్ ఆల్ మోడల్స్ ఫర్ బిజినెస్), ప్రివెంటింగ్ డిజిటల్ ఫ్రాడ్), (సస్టేయినబుల్ బిజినెస్ మోడల్స్). విద్యార్థులు తమ పరిష్కారాలను రూపొందించి నిపుణుల ముందు సమర్పించారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమ నుండి విఘ్నేశ్వరన్, దీపిక లింగరాజ్ జ్యూరీ సభ్యులు మాట్లాడుతూ, హ్యాకథాన్ల ప్రాధాన్య తను వివరించారు. ఈవిధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిం చడమే కాకుండా, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతో సహాయపడతాయని చెప్పారు. చదువు , పరిశ్రమ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు హ్యాకథాన్లు చక్కటి వేదికగా నిలుస్తాయని వారు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. నవీన్ మాట్లాడుతూ, ఆశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల, ఈ విధంగా విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు భాగస్వామ్యంగా ఉండటం పట్ల గర్వంగా భావిస్తున్నట్లు తెలిపారు.

ఎస్‌ఎపి హాక్ ఫెస్ట్‌లో 2025లో మాట్లాడుతున్న అశోక ఇంజనీరింద్ విద్యార్థిని

వక్ఫ్‌చట్టసవరణను రద్దు చేయాలని కర్నూలులో నల్ల జెండాలతో భారీ ప్రదర్శన దృశ్యం

నిరసన కారులకు మంచినీళ్ల ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

నిరసన ప్రదర్శన అగ్రభాగాన సిపిఎం, వైసిపి, సిపిఐ, బిఎస్‌పి, ఎస్‌డిపిఐ నాయకులు

వక్ఫ్ సవరణ చట్టం రద్దయ్యే వరకు పోరాటం

కర్నూలు నగరంలో భారీ ప్రదర్శన -రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల సంఘీభావం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : వక్ఫ్ సవరణ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలులో ముస్లిం జెఎసి ఆధ్వర్యంలో సోమవారం కర్నూలులో భారీ ర్యాలీ నిర్వహించారు. కిడ్స్ వరల్డ్, బళ్లారి చౌరస్తా, సి క్యాంప్ సెంటర్ల నుండి మతాలకతీతంతా ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రదర్శన చేస్తూ రాజ్‌విహార్ సెంటరుకు తరలివచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, వైసిపి, సిపిఎం, సిపిఐ,బిఎస్‌పి, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా , ఎస్‌డిపిఐపార్టీలు, నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ కిడ్స్ వరల్డ్ నుండి ప్రారంభమై రాజ్ విహార్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. అక్కడ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందు కాశ్మీర్‌లోని సహల్గాంలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఉగ్రదాడిని ఖండించారు. బహిరంగసభ అనంతరం కలెక్టర్ పి.రంజిత్‌బాషకు వినతిపత్రం అందజేశారు. ముస్లిం జెఎసి కోకన్వీనర్ సయ్యద్ జాకీర్ అహ్మద్ సాహెబ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. వక్ఫ్ చట్టసవరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన ర్యాలీకి సిపిఎం ఓల్డ్ సిటీ న్యూ సిటీ కమిటీలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. డివైఎఫ్ఐ, ఆవాజ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు ర్యాలీకి ఇరువైపులా చల్లని నీళ్ళ, నీళ్ల పాకెట్లు అందించి సంపూర్ణ మద్దతును తెలిపారు.

విద్యార్థి పవిత్రను జ్ఞాపికతో సత్కరిస్తున్న గ్రామస్తులు ,రవికుమార్

10 పరీక్షలో టాపర్‌కు ఆర్థికసాయం

ప్రజాశక్తి- మద్దికేర

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెరవలి గ్రామంలో పదోతరగతి పరీక్షా ఫలితాల్లో 502 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన బి పవిత్ర కు గ్రామానికి చెందిన పారా రవి కుమార్ సోమవారం నగదు, జ్ఞాపికతో సన్మానించారు. ఎంఇఒ ఎం.రంగస్వామి మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి, ఉన్నతంగా ఎదిగి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కారుమంచి మల్లికార్జున, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంజి నాగరాజు, విశ్వనాథ్, నారాయణస్వామిలు పాల్గొన్నారు.

24 లీటర్ల నాటుసారా స్వాధీనం

1880 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి మండలం ఎల్ తాండ గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నాటు సారా అమ్ముతున్న సారా విక్రేతలైన లక్ష్మీ బాయి, పార్వతి బాయి, ఈశ్వరీ బాయిలను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్దనుండి 24 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో 1880 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ దాడులలోఎక్సైజ్ సిఐలు రాజేంద్రప్రసాద్, కృష్ణ, మంజుల, ఎస్ఐలు చంద్రమోహన్ మధుసూదన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మర్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో అధికారులు, ప్రన్సిల్

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగ స్వామి నాయక్ అన్నారు. సోమవారం కర్నూల్ లోని స్థానిక బి క్యాంపులో ఉన్న గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ క్యాంపు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నాగస్వామి నాయక్, సీనియర్ కంప్యూటర్ లెక్చరర్ రామకృష్ణ , రిటైర్డ్ సివిల్ ఇంజనీర్ రామచంద్రన్ , కేశవయ్య వన్నూర్ సాహెబ్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ గ్రంథాలయాన్ని సరస్వతి నిలయం అనికూడా అంటారన్నారు. గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవడం వలన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

గ్రేడు 2 హెచ్‌ఎంల పదోన్నతి జాబితా విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి సంబంధించి పాఠశాల సహాయకులు , తత్సమాన హోదా గల జిల్లా పరిషత్ యాజమాన్యానికి సంబంధించిన ఉపాధ్యాయుల తాత్కాలికి సీనియారిటీ జాబితా ప్రకటించినట్లు డిఇఒ శామ్యూల్ పాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబితాలపై అభ్యంతరాలను 30 తేదీలోగా డిఇఒ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

బాల్యవివాహాలను నియంత్రించాలి

జిల్లాలో బాల్య వివాహాలను నియంత్రించాలని ఐసిడిఎస్ పిడి పి నిర్మల అన్నారు. సోమవారం కలెక్టరేట్లో కిశోర బాలికల సాధికారికపై పిడి నిర్మల పలు సూచనలను చేశారు. ఇందులో భాగంగా కిషోర బాలికల సాధికారతలో భాగంగా గ్రామాల్లో వారి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అన్ని శాఖలు బాధ్యతగా తీసుకొని మన రేపటి పౌరులైన కిషోర బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు.